క్లుప్తంగా

నేడు లోక్ అదాలత్

వెల్దండ: జాతీయ లోక్ అదాలత్ శనివారం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏళ్లుగా కోర్టులో పెండింగ్ ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకునేందుకు అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, దాడులు, చీటింగ్, చిట్‌ఫండ్ మోసాలు, భూత గాదాలు, విడాకులు, చోరీలు, అక్రమ ఇసుక డ్రంకెన్ డ్రైవ్ తదితర కేసుల కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోలీస్‌స్టేషన్‌లో వచ్చి వివరాలు తెలపాలని సూచించారు.
చారకొండ: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కరించేందుకు శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో లోక్ అదాలత్‌ను నిర్వహిస్తునట్లు ఎస్ఐ రవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

నేడు గొర్రెల పంపిణీ

పెద్దకొత్తపల్లి: రెండో విడుతలో మంజూరైన గొర్రెల యూనిట్లను మండల కేంద్రంలో 18 మంది లబ్ధిదారులకు శనివారం కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పంపిణీ చేస్తారని ఎంపీటీసీ రేణుకా నాగరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. గొర్రెల కాపరులు సకాలంలో హాజరు కావాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక



పెద్దకొత్తపల్లి: మండలంలోని దేవల్‌తిరుమలాపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కొల్లాపూర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బాలపీరు, ఖాజా, వెంకటస్వామి, కుర్మయ్య, మురళీధర్‌రెడ్డి, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



వెల్దండ: మొక్కల సంరక్షణ అందరి బాధ్యత అని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మినోనిపల్లిలో హరితహారం మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని కార్యదర్శులకు సూచించారు. నాటిన ప్రతి మొక్కను రక్షించుకోవడానికి కంచె ఏర్పాటు చేసి నీటిపాదులు చేయాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్, ఈసీ దేవేందర్‌గౌడ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సేవతోనే సంతృప్తి




కల్వకుర్తిరూరల్: సామాజిక సేవతోనే సంతృప్తి కలుగుతుందని ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తున్న వైద్యుడు దామోదర్‌రెడ్డిని ఆయన కొనియాడారు. పట్టణంలోని వైద్యుడిని ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

తెలకపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న జయమ్మ, ప్రభాకర్‌లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారిని పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలస్వామి, ఉపాధ్యాయుల ఉన్నారు.
అమ్రాబాద్: మండల కేంద్రమైన పదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను క్లాస్‌మేట్, వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం సన్మానించారు. బాలకిషన్, కామిశెట్టి శ్రీనివాసులు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఉన్నతంగా ఎదగాలి



తెలకపల్లి: విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని నాగర్‌కర్నూల్ సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని దాసుపల్లి గ్రామానికి చెందిన సీఎల్ఆర్ విద్యాసంస్థల సభ్యుడు చీమర్ల దామోదర్‌రెడ్డి మెరిట్ విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహకాన్ని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆయన నగదు పురస్కారం అందజేశారు. జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రూ.37 వేల నగదును సీఎల్ఆర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ రాజమహేందర్‌రెడ్డితో కలిసి సీఐ పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం బాలస్వామి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఉట్ల సంబరం



ఉప్పునుంతల మండలం ఫిరట్వానిపల్లిలో..



లింగాల కోదండరామాలయంలో ఉట్టి కొడుతున్న యువకుడు

లింగాల: మండల కేంద్రంలోని కోదండరామాలయం ఎదుట శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకృష్ణా జన్మాష్టమి సందర్భంగా ఉట్ల సంబరాలను నిర్వహించారు. చిన్నారుల యాదవుల వేషధారణలో ఆకట్టుకున్నారు. ఉట్ల ఉత్సవాన్ని తిలకించుటకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

రాధాకృష్ణుల కల్యాణం..

కొల్లాపూర్: పట్టణంలోని రాధామురళీ గోపాలకృష్ణ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం దేవతామూర్తుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణ వేడుకలను తిలకించేందుకు యాదవులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పురోహితులు శాస్త్రోక్తంగా కల్యాణ తంతు నిర్వహించారు. సాయంత్రం రాధాకృష్ణులను ఊరేగించారు. మహిళలు కోలాటాలు, బొడ్డెమ్మలు ఆడారు. వేడుకలను యాదవసంఘం నాయకులు పర్యవేక్షించారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా గొర్రెలకాపరుల సంఘం అధ్యక్షుడు గాలియాదవ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ పగిడాల శ్రీనివాస్, మండల అధ్యక్షుడు రామస్వామియాదవ్, కౌన్సిలర్ డాక్టర్.రాముడుయాదవ్ పాల్గొన్నారు.

శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు

ఉప్పునుంతల: మండలంలోని ఫిరట్వానిపల్లిలో శుక్రవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సమితి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఉత్సవ నిర్వాహకుడు అంజనేయులు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శివ, సాయి శంకర్ శ్రేష్టి, గంగాధర్, తిరుపతి, మనోహర్, స్వప్న, రేణమ్మ, పర్వతాలు, మంజుల, వెంకటయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.



కొల్లాపూర్‌లో ..

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు



సామూహిక వరలక్ష్మి వ్రతాలు చేస్తున్న భక్తులు

కందనూలు: జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా జ్ఞాన సరస్వతి దేవాలయంలో శ్రావణమాసం నాల్గో శుక్రవారం పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మి వ్రతాలు వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు ఆలయంలో గణపతి పూజ, కలశపూజ ,కంకణాధారణ, వేదమంత్ర చరణాల మధ్య పూజ వ్రత విధానం చేశారు. మహిళలచే లలిత సహస్ర పారాయణ పఠనం, కుంకుమార్చనలు సామూహికంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు పెంటమరాజు నవీన్ కుమార్, అర్చకులు సత్యనారాయణ శర్మ, ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, దొడ్ల ఇందుమతి, ఈశ్వర్ రెడ్డి, మిడిదొడ్డి శివశంకర్ పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ రథసప్తమి



వెల్దండ: మండలంలోని కంటోనిపల్లిలో శుక్రవారం ఆంజనేయస్వామి రథసప్తమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహాన్ని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. హనుమాన్ నామస్మరణ మార్మోగింది. అడుగుల భజన, మహిళలు బతుకమ్మ ఆటలు అలరించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్ పెద్ది రామకృష్ణ, ఉపసర్పంచ్ సురేందర్, వార్డు సభ్యులు, తదితరులు ఉన్నారు.

ఎల్లమ్మ ఉత్సవాలు ప్రారంభం



చారకొండ: మండల కేంద్రంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఎల్లమ్మ దేవత ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు శుక్రవారం ఎంపీపీ నిర్మల విజేందర్ గౌడ్ అమ్మవారి విగ్రహాన్ని ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం గణపతి పూజ, పుణ్యాహవచనం, యాగశాల, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.

పద్య కంఠస్థ పోటీలు



పెద్దకొత్తపల్లి: మండలంలోని కల్వకోలు ఉన్నత పాఠశాలలో హైదరాబాద్‌కు చెందిన చిమ్మపూడి ఫౌండేషన్ సాహిత్య సంస్కృతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పద్య కంఠస్థ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ జిల్లా అధ్యక్షుడు వేదార్థం మధుసూదన శర్మ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి పంతులు, కాళోజీ నారాయణ రావు జయంతిలను పురస్కరించుకుని పోటీలు నిర్వహించామన్నారు. గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారా పట్టివేత

బల్మూర్: అక్రమంగా నిషేధిత సారాను తరలిస్తుండగా అచ్చంపేట ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. ఎక్సైజ్ సీఐ కృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోలిశెట్టిపల్లి గేటు సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా 25 లీటర్ల నాటుసారాను పట్టుబడిందన్నారు. రెండు బైక్‌లు స్వాధీనం చేసుకొని ఇద్దరు వ్యక్తులు మల్లేష్, భాస్కర్‌ను అరెస్టు చేశారు. ఎస్ఐలు బాల్‌రాజు, సతీష్, సిబ్బంది నవీన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్ష

చారకొండ: మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీఓ జయసుధ అభివృద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులో సమీక్ష నిర్వహించారు. క్రీడాప్రాంగణాలు, మొక్కల నాటే కార్యక్రమంల ఉపాధి కూలీల వివరాల నమోదు గురించి అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి అధికారులు తదితరులు ఉన్నారు.

నగదు అందజేత



అమ్రాబాద్: మండలంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పదో విద్యార్థులు 2022–23 విద్యా సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు భార్గవి,అంజలి, తరుణ్‌లకు అదే పాఠశాలలో చదువకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం నగదు ప్రోత్సాహం అందజేశారు. ఒక్కో విద్యార్థికి రూ.1500ల చొప్పున రూ.4500 నగదు పంపిణీ చేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న తుకారాంను సన్మానించారు. జీహెచ్ఎం పాండు, దాతలు పోల నరేందర్, గీతా రాణి పాల్గొన్నారు.

వైద్య శిబిరం విజయవంతం

కల్వకుర్తిరూరల్: పట్టణంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు డాక్టర్ దామోదర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా శుక్రవారం వైద్య, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేశారు. 600మందికి వైద్య పరీక్షలు చేయగా, 77మంది రక్తదానం చేశారు.లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమన్‌గల్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లగౌడ్ శిబిరాలను ప్రారంభించారు. గోవర్ధన్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, వైద్యులు లోకనాథ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

కొల్లాపూర్/బల్మూర్: పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో మండలంలోని ఎన్మన్‌బెట్ల గ్రామానికి చెందిన పలువురు శుక్రవారం ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డిని వారికి పార్టీ కండువే వేసి ఆహ్వానించారు. అదేవిధంగా బల్మూర్ మండలంలోని తోడేళ్లగడ్డలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలలకు చెందిన 25 మంది ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ నర్సయ్యయాదవ్, వెంకటయ్య, చుక్కారెడ్డి, గోపాల్‌నాయక్, సుల్తాన్, సురేష్, నారాయణగౌడ్ పాల్గొన్నారు.

నియోజకవర్గ అధ్యక్షుడిగా చంద్రశేఖర్



కొల్లాపూర్: నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన యాపట్ల చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. రజకసంఘం జిల్లా అధ్యక్షుడు తిప్పరాజుల నర్సింహ్మ, కన్వీనర్లు పాలెం నర్సింహ్మ, కొత్త మల్లేష్ సమక్షంలో ఎన్నుకున్నారు. రజకుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తానని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



వెల్దండ: మండలంలోని బైరాపూర్‌లో నూతనంగా నిర్మిస్తున్న పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన నూనె రాజు రూ.15 వేల విరాళంగా ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులకు ఆయన నగదు అందజేశారు. దాతలు ముందుకు వచ్చి దేవాలయ నిర్మాణానికి సహకరించాలని నిర్వాహకులు కోరారు.

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం



తాడూరు: మండలంలోని తుమ్మలసూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్టేషనరీ సామగ్రిని హెచ్ఎం మల్లికార్జున్ ఆధ్వర్యంలో అందజేశారు. బాగా చదివి లక్ష్యాలు నెరవేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, సుజీవన్‌రెడ్డి ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

వెల్దండ: మండలంలోని రాఘయపల్లికి చెందిన సాయిలు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు రాఘవేందర్‌రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి శుక్రవారం రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచంద్రయ్య, నాయకులు పంతునాయక్, దశరథ్‌నాయక్, రమేష్‌నాయక్, తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు సన్మానం



పెద్దకొత్తపల్లి: మండలానికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ యూసూఫ్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌నాయక్‌ను మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ సన్మానించారు. కార్యక్రమంలో వెంకటస్వామి, యాదగిరి, చంద్రశేఖర్, లక్ష్మణస్వామి, కుర్మయ్య, కృష్ణయ్యలు పాల్గొన్నారు.

గణాంకాధికారిగా మధుసూదన్ రెడ్డి

కందనూలు: జిల్లా సమగ్ర శిక్ష అభియాన్ గణాంకాధికారిగా మర్పల్లి మధుసూదన్ రెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లాలో గణాంకాధికారిగా విధులు నిర్వహిస్తున్న జిల్లాకు బదిలీపై వచ్చారు.

నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోం



భోగమహేశ్వరంలో బీఆర్ఎస్ నాయకులు

అచ్చంపేట రూరల్: ప్రభుత్వ విప్ గువ్వల బాలరాజుపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోమని రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్ హెచ్చరించారు. శుక్రవారం భోగమహేశ్వర నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. పవిత్ర ఉమామహేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే గువ్వలపై డీసీసీ అధ్యక్షుడు వంశీకృష్ణ అసత్య ప్రచారాలు చేస్తూ అపవిత్రం చేశారన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటమి భయంతోనే ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఎమ్మెల్యేపై విమర్శలు చేస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ మాట్లాడుతూ ఉమామహేశ్వర క్షేత్రంలో రాజకీయాలు చేయడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. తడి దుస్తువులతో ప్రమాణం చేయడం కాదని, ప్రజాక్షేత్రంలో ప్రజలతో తేల్చుకోవాలన్నారు. అసభ్య పదజాలంతో ఇతర పార్టీల నాయకులను మాట్లాడితే సహించేది హెచ్చరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అరుణ, శైలజారెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, తులసీరాం, రాంబాబునాయక్, లోక్యానాయక్, కందూరి సుధాకర్, విష్ణుమూర్తి, గోపాల్‌నాయక్, ఖలీల్, అమీనొద్దిన్, సతీష్ యాదవ్, శంకర్‌మాదిగ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల నిరసన



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

అచ్చంపేట రూరల్: మున్సిపల్ కార్యాలయంలో పని చేస్తున్న కార్మికులకు వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ 2022వ ఆర్థిక సంవత్సరంలో పెంచిన ఏరియర్స్ తో పాట జూలై, ఆగస్టు నెలల పెండింగ్ బకాయిలు చెల్లించాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కార్యాలయంలోని మేనేజర్ అనితకు అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లేష్, శంకర్‌నాయక్, కార్మిక సంఘం నాయకులు సాయిలు, పాండు, వెంకటయ్య, గంగయ్య, హుస్సేన్, కృష్ణమ్మ, బాలమ్మ, భోగమ్మ, చంద్రమ్మ, సుగుణమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కందనూలు: ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమరయోధుడు కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ భాషా దినోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి హెచ్ఎం కురుమయ్య పూలమాల వేసి, నివాళులర్పించారు. అనంతరం హెచ్ఎం మాట్లాడుతూ మాతృభాషలో సాధికారత సాధిస్తే గణితం, సామాన్య శాస్త్రం, సాంఘిక శాస్త్రాలలో పట్టు సులువు అన్నారు. ఎంతస్థాయికి ఎదిగిన మాతృభాషను మరిచిపోవద్దన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. అంతకు ముందు పాఠశాలలో విద్యార్థులకు తెలంగాణ కవులు, రచయితలు తెలంగాణ సాహిత్యం గురించి వ్యాసరచన, పద్య పాటల పోటీలు, క్విజ్ కార్యక్రమం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, పద్మావతి, లలిత, సురేష్ బాబు, శోభన్ బాబు, సుధాకర్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలని నిరసన



మేడిపూర్‌లో బీజేపీ నాయకులను అరెస్ట్ చేస్తున్న పోలీసులు

తెలకపల్లి: మండలంలోని నడిగడ్డ నుంచి తాడూరు మండలం, మేడిపూర్ వరకు రోడ్డును నిర్మించి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ శుక్రవారం బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ దిలీపాచారి ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా దిలీపాచారి మాట్లాడుతూ రోడ్డు, బస్సు సౌకర్యంలేక ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ఆస్పత్రులక వెళ్లేందుకు నరకయాతన అనుభవిస్తున్నారన వాపోయారు. కార్యక్రమంలో నరేంద్రాచారి, సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, విష్ణుమూర్తి, జాకీర్‌హుస్సేన్, రమణారెడ్డి, నరేషాచారి, యశ్వంత్, రాము, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.
తాడూరు: ఇటీవల కురిసన వర్షాల కారణంగా పలు గ్రామాలకు వెళ్లే బీటీరోడ్లు గుంతలమయంగా మారడంతో అధికారులు బస్సు రాకపోకలను నిలిపివేశారు. ఈ మేరకు బీజేపీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దిలీపాచారి ఆధ్వర్యంలో రోడ్డు, బస్సుకోసం నినాదంతో శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. మండలంలోని మేడిపూర్‌కు చేరుకొని రాస్తారోకో చేపట్టారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. ప్రజా సమస్యలపై పోరాడితే అరెస్టులు చేయడం అప్రజాస్వామ్యమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సుధాకర్‌రెడ్డి, లోహిత్‌రెడ్డి, వెంకట్‌నారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నల్లమల విద్యార్థి ఎంపిక

అమ్రాబాద్: అండర్–19 సౌత్‌జోన్ జట్టుకు నల్లమల విద్యార్థి ఎంపికయ్యాడు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీకళాశాలలో ద్వితీయ సంవత్సరం(బీఏ) చదువుతున్న రాజేష్‌రాథోడ్ గురువారం తమిళనాడులో నిర్వహించిన కళాశాల స్థాయి క్రికెట్ టోర్నీలో బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో ప్రతిభ కనబరిచాడు. దీంతో రాజేష్‌రాథోడ్‌ను సౌత్‌జోన్ అండర్–19 జట్టుకు ఎంపికచేశారు. ఈ మేరకు శుక్రవారం ప్రిన్సిపాల్ మధుసూదన్ క్రీడాకారుడిని సన్మానించి అభినందించారు.

తొమ్మిదేళ్ల పాలనలో అభివృద్ధి శూన్యం



అచ్చంపేట రూరల్: తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి శూన్యమని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఛార్జీ మోత్కూరి నాగార్జున అన్నారు. శుక్రవారం మండల కేంద్రలో ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నియంతలా వ్యవహరిస్తూ ఇతర పార్టీల నాయకులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యేకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వివరించారు.

రేపు నల్లమల నగారా

ఈనెల 10న అచ్చంపేటలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో నల్లమల నగారా బహిరంగ సభ నిర్వహిస్తునట్లు బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మోత్కూరి నాగార్జున పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరవుతారని తెలిపారు. అంతకుముందు బీఎస్పీ కార్యాలయంలో వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పృథ్వీరాజ్, మల్లయ్య, ఈశ్వర్, రాంచందర్, రాంపాటిల్ పాల్గొన్నారు.

ఉదయనిధి దిష్టిబొమ్మ దహనం



అచ్చంపేట రూరల్: సనాతన ధర్మాన్ని కించపరుస్తూ వ్యాఖ్యలు చేసిన తమిళనాడు రాష్ట్ర మంత్రి ఉదయనిధి దిష్టిబొమ్మను శుక్రవారం పట్టణ కేంద్రంలో వీహెచ్‌పీ, అంజనీమాత సేవాసమితి, శబరిమల అయ్యప్ప సేవా సమాజం సభ్యులు దహనం చేశారు. ఉదయనిధిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు మండికారి బాలాజీ, రంగినేని రవీందర్, సునితాభాయి, హేమలత, అశ్విని, కృష్ణవేణి, మంగమ్మ, చందులాల్, ఆంజనేయులు పాల్గొన్నారు.

దళితులపై దాడి అమానుషం



నాగర్‌కర్నూల్‌రూరల్: గండీపేట మండలం వట్టినాగులపల్లిలో బొడ్రాయి పండుగలో భాగంగా బోనాల ఊరేగింపులో దళితులు పాల్గొంటే అగ్రవర్ణాల వారు దాడి చేయడం హేయమైన చర్య అని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము భరత్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో ఈ ఘటనను ఖండిస్తూ నిరసన తెలిపారు. ఎర్రమైసన్న, రవి, బాలరాజు, వెంకటయ్య పాల్గొన్నారు.

ఎంపీడీఓ ఆకస్మిక తనిఖీ

తాడూరు: మండల కేంద్రంలోని బాలుర వసతిగృహాన్ని ఎంపీడీఓ గంగామోహన్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని విద్యార్థుల సంఖ్య, సిబ్బంది, హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు. ఆయన వెంట ఎండీఓ లక్ష్మన్‌నాయక్ ఉన్నారు.

సమగ్ర శిక్షా ఉద్యోగుల దీక్షలు ప్రారంభం

నాగర్‌కర్నూల్‌రూరల్: న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో నాయకులు యాదగిరి, మల్లేష్, నితిన్, రాజు, యాదవ్, నిరంజన్, రాము, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల వితరణ

కల్వకుర్తి టౌన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రూ.30 వేలు విలువ చేసే సీసీ కెమెరాలు, కంప్యూటర్‌ను శుక్రవారం ఆర్బీఐ అధికారులు వితరణ చేశారు. ఈమేరకు శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డితో కలిసి ఆర్బీఐ ఉద్యోగులు ప్రారంభించారు. కార్యక్రమంలో శివారెడ్డి, అరవింద్ పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రొజెక్టర్..

బల్మూర్: మండలంలోని మహదేవ్‌పూర్ ప్రాథమిక పాఠశాలకు గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఇమ్మడి సైదులు, భారతి దంపతులు ప్రొజెక్టర్, అచ్చంపేటకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భరత్ మైక్, సర్పంచ్ మయూరి టీవీని వితరణ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ రామారావు హెచ్ఎం రామకృష్ణ, రాంప్రసాద్‌గౌడ్, ఎంపీటీసీ ఆంజనేయులు, శ్రీనివాసులు, రమావతి పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ చేయాలి

కొల్లాపూర్ రూరల్: మండలంలోని ఎన్మన్‌బెట్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న తెల్లపలుగు తండాను గ్రామ పంచాయతీ చేయాలని బీఎస్పీ మండల అధ్యక్షుడు బాలకృష్ణ డిమాండ్ చేశారు. శుక్రవారం తెల్లపలుగు తండాను బీఎస్పీ నాయకులతో కలిసి ఆయన సందర్శించారు.